# 24. తీగలాగితే

తన ప్రత్యర్థి బంగాళాఖాతం కూడ్చివేసైనా సరే ఇండ్లు కట్టిస్తానంటే, తాను భూమ్మీద స్థలం లేకున్నా భూమికీ ఆకాశానికీ మధ్య నా ఇండ్లుకట్టించి తీరుతానని వాగ్దానం చేసాడు తన ప్రత్యర్తి తన ప్రజల కడుపునిండేట్టు ఆహారం సరఫరాచేసే ఏర్పాట్లు చేస్తానంటే తాను అసలు ఆకలే లేకుండా చేస్తానని చెప్పాడు, తన ప్రత్యర్థి ప్రజలందరికీ కట్టుకోవడానికి బట్టలిప్పిస్తానని మాటిస్తే, తాను కట్టుకోవడానికి మాత్రమే కాదు. చనిపోయింతర్వాత పైన కప్పడానికూ్కడా కొత్త బట్టలు సరఫరా చేస్తానన్నాడు తన ప్రత్యర్తి అందరికీ పుస్తెల బంగారం అందిస్తానంటే తాను ఆడపడచుల మెడనిండా బంగారందిగేస్తానని మాటఇచ్చాడు తానెన్ని వాగ్దానాలు చేసినా, తన ప్రత్యర్థుల వాగ్దానాలనేమాత్రం నెరవేర్చకున్నా తాను గెలవడంలేదు అయినా సరికొత్త వాగ్దానాల జాబితాను తయారుచేసుకొని ఓట్లబేరానికి దిగే రాజకీయనాయకుడిలా మళ్ళీ చెట్టు దగ్గరికెళ్ళాడు విశ్వంభర్ రావు చెట్టెక్కి శవాన్ని భుజంపై వేసుకొని దిగాడు.... వడివడిగా శ్మశానం దిక్కు నడుస్తున్నతనితో శవంలోని భేతాళుడు

"ఓ మనిషీ! నీ ముఖం చూస్తుంటే మానవసేవే జీవన పరమార్థంగా భావించినవాడిలా కనబడుతున్నావు... నువ్వేంకోరి ఈ ప్రయత్నం చేస్తున్నావో చెప్పగలవా...?" అన్నాడు.

'అవును...నేను అకుంఠిత సేవాభావంతో ప్రజాసేవచేయాలనుకుంటున్నాను నా గ్రామానికి, నా ప్రదేశానికి వీలైతే నా రాష్ట్రానికి, దేశానికి ఏంతో చేయాలనుకుంటున్నాడు ఓ దిక్కు అవకాశవాదులు, కుతంత్రాలు పన్నేవాళ్ళు, రోజుకోపార్టీ మార్చేవాళ్ళు దగాకోర్లు నేను

కారంలో ఉన్న బండపార్టీనోడించి కుండపార్టీ గద్దెనెక్కింది, వేళ్ళు పాతుకొన్న తమపా ఓడిపోయేసరికి బండపార్టీ నాయకులకు కోపమొచ్చింది.. ఇన్నాళ్ళు అధికారం అనుభవించిన వాళ్ళకది లేకుండా బ్రతుకడం దుర్భరంగా అనిపించింది. ఇరుపార్టీలవారు చిన్న చిన్న విషయాలపై పరస్పరందుమ్మెత్తి పోసుకుంటూ బూతులుతిట్టుకోవడం ప్రారంభించారు. మీరు దగాకోరులంటే మీరు లుచ్ఛాలన్నారు. మీరు లంగలంటే మీరు బద్మాషులన్నారు. మీరు గుండాలంటే మీరు దొంగలన్నారు మీరు స్మగ్లర్లంటే మీరు తార్పుడుగాళ్ళన్నారు. మీరు బష్టులంటే మీరు భ్రష్టులన్నారు ఇలా ఒకర్నొకరు పచ్చి బూతుపదాలతో తిట్టుకున్నారు. వాళ్ళు బూతు చక్రిలుగా బూతు మార్తాండులుగా, బూతు రత్నలుగా, బూతుశ్రీలుగా పత్రికలవారిచే కీర్తించబడ్డారు. ప్రజలకుచిత వినోదాన్ని కల్గించారు,

తర్వాత వాళ్ళే ఒకర్నొకరు కౌగలించుకొని పార్టిలోకి మరొకరు మారడం కూడా జరుగుతుంది అవసరమొచ్చినపుడు తమబూతు పాండిత్యాన్ని నిర్మోహమాటంగా లోకానికి వెళ్ళడిస్తారు. ఎన్నికల సమయంలో తమంత స్వచ్ఛమైనవాళ్ళు లేరని ప్రజల దగ్గరికొచ్చి ఓట్లు బిచ్చమడుగుతారు... ఇలా ఆ రాజ్యంలో ఏళ్ళుగా కొనసాగుతూనే వుంది—

కథ చెప్పడం ఆపాడు భేతాళుడు,

"ఓ మనిషీ! నేను చెప్పిన కథ విన్నావు కదా! నేను ముచ్చటగా మూడు ప్రశ్నలడుగుతాను. వాటికి జవాబులు తెలిసే చెప్పక పోయావో నిన్ను ఘోరాతి ఘోరంగా శపిస్తాను .." అని ఇలా ప్రశ్నించాడు

"రాజకీయాల్లో ఉన్నవాళ్ళంతా ఇంతేనా ?

అన్ని ఆరోపణలు. పచ్చిబూతులు తిట్టుకున్న పార్టిలవారినే ప్రజలెందుకు నమ్ముతున్నారు...?

ఇంత బహిరంగ ఆరోపణలు చేసుకున్న వాళ్ళపై ప్రభుత్వమెం

చూస్తుండగానే అంచెల చెలుగా పైకి పోతుంటే నేనిలాగే ఉంటున్నాను. ప్రజాసేవ నిస్వార్థంగా చేయాలనుకుంటున్న నాకు ఏ చిన్నపదవీ దొరకడం లేదు.. అధికారంలో ఉన్నవారి చుట్టూ తోక ఊపుతూ తిరిగే కుక్కలా చేయడం చేతగాని నేను ఇలాగే ఉండిపోతున్నాను. ఈ ప్రయత్నం ద్వారానైనా వచ్చే మండల ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నాను....' తనలో తాను గొనుక్కొని మౌనంగా నడుస్తున్నాడు విశ్వంభరరావు

"మానవా! నీ ప్రయత్నం గూర్చి నువ్వు చెప్పడంలేదు బాగానే ఉంది. నీకు నా బరువు తెలియకుండా ఉండడానికి 'త్వం శుంఠః' రాజకీయం గూర్చి ఓ కథ చెబుతాను విను" అని కథ చెప్పనారంభించాడు భేతాళుడు...

అదో దేశం. అక్కడ ప్రజాస్వామిక రాజ్యాంగం అమల్లోవుంది. ఏడుగురు కలిస్తేచాలు ఓ పార్టీనే పెట్టుకునే అవకాశముంది కాబట్టి అక్కడ అనేక రాజకీయ పార్టీలున్నాయి అయా పార్టీ అధికారంలోకి రావడానికీ నాయకులు ప్రజలకరచేతిలో వైకుంఠం చూపెడుతూ ఒకరికంటే మరొకరెక్కువగా వాగ్దానాలు చేస్తుంటారు. ఒకరు పేదరికాన్ని కూకటివేళ్ళతో నిర్మూలిస్తానంటే, ఇంకొకరు దానప్రడసన్నదే లేకుండా చేస్తానంటారు. ఒకరు అవినీతి అడ్రస్ చెబితే చిదిమేస్తానంటే, మరొకరు అన్యాయం జాడతెలిస్తే పిసికేస్తానంటారు ఒకరు పాలకంటె స్వచ్ఛమైన పాలన నందిస్తామంటే ఇంకొకరు వెన్నెలకంటె తెల్లని పాలన నందిస్తామంటారు.. ఒకరు ప్రజలకొరకే తన జీవితముందంటే, మరొకరు ప్రజలే తాను తానే ప్రజలంటారు .

ఇలా వాగ్దానాల వర్షాలు కురిపిస్తూ, తాము బాగుపడుతూ ప్రజలనున్నచోటనే ఉంచుతూ పాలన సాగిస్తున్నారు నాయకులు. అలాంటి పార్టీల్లో బంద, కుంద పార్టీలు ముఖ్యమైనవి.... చాలా ఏళ్ళుగా అధికా

దుకు విచారణ జరిపి చదు ..?''

"అందరు రాజకీయ నాయకులచ్చంగా ఇలాగే లేకున్నా ఇక చెడి పోవడానికేం మిగులవి వాడే రాజకీయాల్లో చేరుతాడన్నది ప్రస్తుత రాజకీయనాయకుల్లో చాలామందికివర్తిస్తుంది. ప్రస్తుతం రాజకీయాల్లో నైతికవిలువలు మచ్చుకూ్కడా లేకుండా పోతున్నాయి.

ఎక్కువగా నిరక్షరాస్యులు, అక్షరాస్యతున్నవాళ్ళకు కూడా రాజకీయ పరిజ్ఞానం లేనందువల్ల వాళ్ళు ఏ రాయైతేనేం పళ్ళూడగొట్టుకోవడానికి ఎవరో ఒకరికోటేస్తున్నారు. అయినా వాళ్ళ స్థితిమారడంలేదు.... ఇదిలాగే కలకాలం కొనసాగదు. ప్రజలు చైతన్యవంతులైనప్పుడు ఇలాంటి కలుషిత రాజకీయాలకు తప్పకుండా తెరపడుతుంది

వాళ్ళు తమతను రాజకీయ ప్రయోజనాలకోసమో, మరోదాని కోసమో ఒకర్నొకరు పరస్పరం తిట్టుకున్నా వాళ్ళంతా ఒకే కులానికి [రాజకీయకులానికి] చెందినవాళ్ళు. తీగలాగితే డొంకంతా కదులుతుం దన్నట్టు విచారణలంటూ మొదలుపెడితే అందరి బండారం బయటపడు తుంది_ ఎవరికీ తలెత్తుకు తిరగలేని పరిస్థితేర్పడుతుంది, అందుకోసం ఒకర్నొకరు ఎంతబహిరంగంగా తిట్టుకున్నా విచారణల జోలికిపోయి తమగోతిని తామే తవ్వుకోరు ఒకవేళ విచారణలాంటిది జరిగినా అందు వల్ల ఒరిగేదేంలేదు ఎందుకంటే వాళ్ళపైన వాళ్ళే కమిటీలేసుకొని విచారణ చెయ్యాలి. ప్రజలు బుద్ధి చెప్పనంత వరకిదిలాగే కొన సాగుతుంది...."

విశ్వంభర రావుకు మౌనభంగం కాగానే శవంతో పాటు మాయిమై చెట్టెక్కి కూర్చున్నాడు భేతాళుడు....

[ జీవగడ్డ ఏప్రిల్ 4, 1987 ]